విశాలాంధ్ర
విశాఖపట్నం
ఆదివారం 21, సెప్టెంబర్, 2025

ఆక్రమిత భూమిని స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ అధికారులు

విశాలాంధ్ర - తగరపువలస : సంగివలస గ్రామం సర్వే నంబర్ 173-7లో 0.11 సెంట్లు ప్రభుత్వ భూమిని క్రిస్టియన్ సంస్థ వారు కొన్ని రోజుల క్రిందట ఆక్రమించారు. సదరు భూమి ప్రభుత్వం వారు స్వాధీనం పరుచుకోవాల్సిందిగా దరఖాస్తుదారు రాంభుక్త ప్రభాకర్ నాయుడు చేశారు. సదరు విషయాన్ని పరిశీలించి తహసిల్దార్ వారి కార్యాలయం అధికారులు పరిశీలించగా ప్రభుత్వ భూమి అని తేలింది. కావున రెవిన్యూ అధికారులు ఆర్ఐ శ్రీదేవి, వీఆర్వో రిజ్వాన్, వీఆర్ఏ తదితరులు వచ్చి గుర్తించిన ప్రాంగణంలో ఉన్న గోడను తొలగించి స్వాధీనం చేసుకున్నారు.

విశాఖ విశిష్టతను పెంచేలా ఈ-గవర్నెన్స్ జాతీయ సదస్సు

సదస్సు నిర్వహణపై ఐటీ సెక్రటరీ కాటమనేని భాస్కర్ సమీక్ష

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : శుభ్రత, భద్రత పరంగా, పర్యాటకంగా ప్రసిద్ధిగాంచిన విశాఖపట్టణం నగర విశిష్టతను, ప్రాముఖ్యతను మరింత పెంచేలా ఈ-గవర్నెన్స్ జాతీయ సదస్సును విజయవంతం చేయాలని, అధికారులంతా సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ %ఉ% కమ్యూనికేషన్స్ విభాగం సెక్రటరీ కాటమనేని భాస్కర్ సూచించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో నిర్వహించిన సమావేశంలో ఈ నెల 22, 23వ తేదీల్లో జరగనున్న జాతీయ సదస్సు నిర్వహణ, ఇతర ఏర్పాట్లపై సమీక్షించి అధికారులకు పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. దేశం నలుమూలల నుంచి వివిధ రంగాల నిపుణుల, అతిథులు విచ్చేస్తున్నారని, వారంతా హర్షించేలా ఏర్పాట్లు ఉండాలని నిర్దేశించారు. కేంద్ర మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఐటీ శాఖ మంత్రి, కేంద్ర, రాష్ట్రాల ఉన్నత స్థాయి అధికారులు సదస్సులో భాగస్వామ్యం అవుతారని, కావున పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యాటకానికి, ఇతర విశిష్టతలకు చిరునామాగా నిలిచిన విశాఖపట్టణంలో జాతీయ సదస్సులు నిర్వహించటాన్ని ప్రతి ఒక్కరూ హుందాగా భావించాలని హితవు పలికారు. భవిష్యత్తులో కూడా పలు జాతీయ స్థాయి సదస్సులు ఇక్కడ నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా కాటమనేని భాస్కర్ అన్నారు. ఈ-గవర్నెన్స్ సదస్సు రెండు రోజుల పాటు జరుగుతుందని, సుమారు వెయ్యి మంది అతిథులు విచ్చేస్తున్నారని వెల్లడించారు. . సదస్సు జరిగే చోట రిజిస్ట్రేషన్లు సజావుగా జరిగేలా అధిక కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ కార్యక్రమ నిర్వహణకు అనుగుణంగా నియమించిన కమిటీలు, ఇప్పటి వరకు చేపట్టిన చర్యలను పీపీటీ ద్వారా వివరించారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ విభాగం ఎండీ సూర్యతేజ, డీసీపీ కృష్ణకాంత్ పాటిల్, డీఆర్వో భవానీ శంకర్, పలువురు డిప్యూటీ కలెక్టర్లు, భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్, ఇతర విభాగాల జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమాచార శాఖ కార్యాలయాల్లో ఉత్సాహంగా స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక సమాచార పౌర సంబంధాల శాఖ, సెట్విస్ శాఖ కార్యాలయాల ఉమ్మడి ప్రాంగణంలో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాలు జరిగాయి. రెండు కార్యాలయాల అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని శనివారం స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహించారు. ఆవరణలోని పిచ్చి మొక్కలను, చెత్తాచెదారాన్ని తొలగించారు. సెప్టెంబర్ నెల మూడో శనివారం థీమ్ గ్రీన్ ఏపీకి అనుగుణంగా మొక్కలు నాటారు. వాటికి నీరు పోసి రక్షణ కంచెలు ఏర్పాటు చేశారు. సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ కె. సదారావు, సెట్విస్ ఇన్చార్జి సీఈవో కవిత, ఇతర అధికారులు పాల్గొని స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. పరిసరాల పరిశుభ్రతకు, పచ్చదనం పెంపొందించుటకు నిబద్ధతతో కృషి చేస్తామని ప్రతినబూనారు. కార్యక్రమంలో డివిజనల్ పీఆర్వో నారాయణరావు, సెట్విస్ సూపరింటెండెంట్ ఎస్.ఎస్. సుధాకర్, ఇతర అధికారులు వెంకటరావు, రామకృష్ణ, కిశోర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం : సీపీ

విశాలాంధ్ర - విశాఖ క్రైమ్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని పోలీసు కమిషనరేట్ ఆవరణలో నిర్వహించారు. పోలీసు కమిషనర్ శంఖబ్రత భాగ్చి మరియు ఇతర ఉన్నతాధికారులు మొక్కలను నాటారు స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర లో భాగంగా పర్యావరణ పరిరక్షణ కు తమ వంతు కృషి చేస్తామని పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి కమీషనర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ స్వచ్ఛత అనేది ప్రతి పౌరుడి విధి అని, 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం ద్వారా మనం మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో తోడ్పడాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన వాతావరణంలో మనస్సు ప్రశాంతంగా ఉండి, ప్రతి ఒక్కరూ మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తించవచ్చని తెలిపారు. నేడు మనం తీసుకునే చర్యలు భావి తరాల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయని గుర్తించి, పరిశుభ్రతపై మనం చూపే శ్రద్ధ వారికి మంచి జీవన వాతావరణాన్ని అందించడంలో కీలకమవుతుందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడం సామాజిక బాధ్యతగా భావించి అందరూ సమష్టిగా కృషి చేయాలని, సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీపీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సీపీ తో పాటుగా డి.సి.పి (అడ్మిన్) కృష్ణ కాంత్ పటేల్, ఏ.డి.సి.పి(అడ్మిన్), ఏ.డి.సి.పి(ఏ.ఆర్), ఏ.ఓ,ఆర్.ఐలు, మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

కంబాల కొండలో గీతం ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమం

విశాలాంధ్ర - మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ బయోటెక్నాలజీ విభాగం విద్యార్థుల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్‌-ఎస్) వలంటీర్ల ఆధ్వర్యంలో శని వారం స్థానిక కంబాల కొండ వద్ద ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. వి.జి.రెడ్డి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పెద్ద ఎత్తున పాల్గొని కంబాల కొండలో ట్రెక్కింగ్ తో పాటు వివిధ మొక్కలు గురించి, ఔషద మొక్కలు గురించి పరిశీలించారు. రిస్క్ ట్రెక్కింగ్, ఫీజికల్, మెంటల్ హెల్త్ విషయాలు విద్యార్థుల నేర్చుకున్నారు. విద్యార్థులకు వాతావరణం లో మార్పులు గురించి, జంతువుల గురుంచి అధ్యాయనం చేసారు. కార్యక్రమం లో గీతం స్కూల్ అఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్ర ప్రసాద్ కార్యక్రమంలో గీతం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కృషిని అభినందించారు. బయోటెక్నాలజీ విభాగం అధిపతి డాక్టర్ ఐ.శరత్‌బాబు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులలో సామాజిక బాధ్యత పెరుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణ, విధార్థులు క్రమశిక్షిణ పై అవగాహన కల్పించారు. కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫిసర్స్ డాక్టర్ ఆర్.గోపినాథ్, డాక్టర్ కె.వి. నారాయణ సాయిబాబా, బయోటెక్నాలజీ విభాగం విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్ద మనసు చాటుకున్న వెంకట విజయ్

విశాలాంధ్ర - పద్మనాభం : పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీ మధుర కురపల్లి గ్రామంలో మండల ప్రాథమిక పాఠ శాల ఉపాధ్యాయురాలు శశికళ భర్త వెంకట విజయ్ తన పెద్ద మనసును చాటుకున్నారు. స్కూల్ బిల్డింగు మరమ్మతులు చేసి అలాగే వదిలేయడంతో చూడటానికి ఓ పాత బిల్డింగ్ లా ఉండటం వల్ల తన మనసు చలించి ఆ బిల్డింగ్ను అందంగా ముస్తాబు చేయాలని విద్యార్థులను ఆకర్షించేలా తయారు చేయాలని ఆలోచించి సుమారు 25వేల రూపాయలు తన సొంత నిధులతో విలువైన పెయింటింగ్స్ వేయించారు, పాఠశాలలో ఉన్న పిల్లలందరికీ ప్రైవేట్ స్కూలుకు దీటుగా ఉండాలి అనే ఉద్దేశంతో పిల్లలందరికీ తన సొంత నిధులతో ఐడెంటి కార్డులు చేయించి వారికి ఇవ్వడం జరిగింది. స్కూల్ టాయిలెట్లకు అందంగా పెయింట్లు వేయించడం జరిగింది. కురపల్లి గ్రామస్తులందరూ వెంకట విజయ్ ను అభినందిస్తూ మా పిల్లలు చదువుకునే పాఠశాలకు తన సొంత నిధులతో పెయింటింగ్స్ వేయించినందుకు, పిల్లలకు ఐడెంటి కార్డులు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

సింహగిరిపై స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నేడు సింహగిరి పై స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా శనివారం రాజగోపురం ఎదురుగా, నక్షత్రవనం వివిధ ప్రాంతాల్లో ఆలయ సిబ్బందితో కలిసి ఇంచార్జ్ కార్య నిర్వహణాధికారి వి.త్రినాధరావు శుభ్రత పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉద్యోగు లందరితో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. పిదప స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నేను, నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజు కొంత సమయం కేటాయిస్తానని, నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంక ల్పానికి కట్టుబడి ఉంటానని, పరిశుభ్రత గురించి నేను వేసిన ఈ ముందడుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్ర పర చడంలో సహాయం చేస్తుందని నమ్ముతూ నా తోటి వారికి కూడ స్వచ్ఛత కొరకు తడి చెత్త పొడి చెత్త వేరు చెయ్యటం పై అవగాహన కల్పించడానికి ప్రయత్నిస్తానని మన ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేటట్లు నా వంతు కృషి చేస్తానని ఇంచార్జ్ కార్యనిర్వహణాధికారి ప్రమాణం చేస్తు ఆలయఉద్యోగులు, శానిటరీ విభాగం ఉద్యోగులకు అవగాహన కల్పిస్తూ ప్రమాణం చేయించారు.

సస్టైనబుల్ వేస్టేజ్ మేనేజ్మెంట్ పై గీతం విద్యార్థుల అవగాహన సదస్సు

విశాలాంధ్ర - భీమిలి : భీమునిపట్నం మండలం గొల్లల పాలెం లో ఉన్న కస్తూరీబా గాంధీ బాలికల విద్యాలయమునకు రివైవ్ ఇకోటెక్ ప్రవిద, డబ్ల్యూరీ ఎల్ ఎఫ్ క్లబ్ వారు గీతం కాలేజ్ నుండి వచ్చి సస్టైనబుల్ వేస్టేజ్ మేనేజ్మెంట్ గురించి మాట్లాడారు. డబ్ల్యూ ఎల్ ఎఫ్ టీమ్, ఎంపవర్మెంట్ మన ఆసక్తులను కెరీర్ గా టర్న్ చేసుకోవడం గురించి మాట్లాడారు. వ్యర్థాన్ని బెస్ట్ గా ఎలా మార్చాలో ప్రాజెక్ట్ చేసి చూపించారు. జర్నలిస్ట్ రంగా తన 40 సంవత్సరాల జర్నలిజం ఫీల్డ్ లో ఉన్న అనుభవాలను గురించి విద్యార్థినులకు చెప్పారు. మనీష్, సంపత్, ఐశ్వర్యా రెడ్డి, షణ్ముక్, భరద్వాజ్, అబ్దుల్, లాస్య, ఈశా, తేజస్విని, వైశ్య, నవదీప్, ప్రణతి, ప్రణయ, సాహిల్, లక్ష్మణ్, విష్ణు, సయ్యద్, ఈప్సిత, ఇందు, రితిక, చంద్రిక, మీనాక్షి, భవ్య, పూజిత, గజనశ్రీ, దీక్షిత, యశ్వంత్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యాలయం ప్రిన్సిపాల్ గంగా కుమారి, సిబ్బంది, విద్యార్థినులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - భీమిలి : స్థానిక ఎస్వీఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నార్త్ సబ్ డివిజన్ శక్తి టీం ఆధ్వర్యంలో పిల్లలు మరియు స్త్రీల భద్రత కొరకు శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విమెన్ ఏఎస్సై ఎస్.సుశీల మాట్లాడుతూ స్త్రీలు మరియు పిల్లల భద్రతకు ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా శక్తి యాప్ గురించి బాలిక విద్యార్థులకు అవగాహన కల్పించి, క్లిష్టమైన పరిస్థితిలో శక్తి యాప్ ను ఉపయోగించుకోవాలని తెలిపారు. సైబర్ వలలో పడకుండా జాగ్రత్త వహించాలని, పోక్సో ఆక్ట్ గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి సురేఖ విచ్చేసి మహిళా భద్రత పట్ల అవగాహన కల్పించి యువతులు భద్రత కళాశాల యొక్క ముఖ్యమైన అంశం అని దానికోసం విమెన్ ఎంపవర్మెంట్స్ సెల్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు బాలిక విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, కానిస్టేబుల్ శ్రీను, శివ,జగదీష్,విమెన్ కానిస్టేబుల్ హరిత,అధ్యాపకులు బోధ నేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలందించాలి

ఈపీడీసీఎల్ సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : వినియోగదారులకు మరింత మెరుగైన సేవలను అందించాలన్న లక్ష్యంతో పని చేయాలని ఏపీ ఈపీడీసీఎల్ అధికారులకు సంస్థ సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి దిశానిర్దేశం చేశారు. ఏపీఈపీడీసీఎల్ సాగర్ నగర్ ట్రైనింగ్ సెంటర్‌లో, ఐఐఎం విశాఖపట్నం సహకారంతో మూడు రోజుల పాటు "ఆర్గనైజేషనల్ బిహేవియర్ మేనేజింగ్ పీపుల్" అనే అంశంపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా సీఎండి మాట్లాడుతూ.. "ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు అధికారుల నైపుణ్యాలను పెంపొందించి, సిబ్బందితో పాటు వినియోగదారులకు మరింత చేరువ కావడానికి దోహదం చేస్తాయి" అని అన్నారు. కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసిన చీఫ్ జనరల్ మేనేజర్లు, జనరల్ మేనేజర్లు, డిప్యూటీ జనరల్ మేనేజర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫైనాన్స్ హెచ్.ఆర్.డి డైరెక్టర్ డి.చంద్రం, ఐఐఎం ప్రోగ్రామ్ డైరెక్టర్లు ప్రొఫెసర్ హ్యాపీ పాల్, ప్రొఫెసర్ అనుపమ శర్మ తదితరులు పాల్గొన్నారు.

బడ్డీల తొలగింపు తక్షణం ఆపాలి

జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షులు కెకె రాజు డిమాండ్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : నగరంలో చేపట్టిన బడ్డీ కోట్ల తొలగింపు ను తక్షణం ఆపాలని జిల్లా వైసీపీ అధ్యక్షులు కేకే రాజు డిమాండ్ చేశారు. శనివారం వైసీపీ నగర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వీధి వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న హాకర్లపై కూటమి ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తోందని, కనీసం ముందస్తు నోటీసులు కూడా ఇవ్వకుండానే వారు ఏర్పాటు చేసుకున్న దుకాణాలను జేసీబీలతో నేలమట్టం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. షాపుల అక్రమ తొలగింపు గురించి వైయస్సార్సీపీ ప్రశ్నిస్తుంటే మాకేం సంబంధం లేదని జీవీఎంసీ అధికారులు, పోలీసులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నా రన్నారు. పక్కా కుట్రతోనే ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు నగరంలో లేని సమయంలో ఈ కూల్చివేతలకు కూటమి ప్రభుత్వం ప్లాన్ చేసిందని ఆయన ఆరోపించారు. బాధితులకు ప్రత్యామ్నాయం చూపే వరకు షాపులు, ఫుడ్ కోర్టు తొలగిస్తే అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. షాపుల అక్రమ తొలగింపుపై సోమవారం వైయస్సార్సీపీ నాయకులంతా జీవీఎంసీ కమిషనర్‌ని కలుస్తామని తెలియజేశారు. వైయస్సార్సీపీ హయాంలో వీధి వ్యాపారులకు ఇబ్బంది లేకుండా హాకర్స్ జోన్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కి ఇబ్బంది లేకుండా వీధి వ్యాపారాలను ప్రోత్సహించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సమావేశం లో నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు , తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, పార్టీ కార్యాలయ పర్యవేశకులు రవి రెడ్డి, విభాగ అధ్యక్షులు అంబటి శైలేష్, జీలకర్ర నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

లాభాల బాటలో మధురవాడ పీఏసీఎస్

విశాలాంధ్ర - మధురవాడ : మధురవాడ ప్రాథ మిక వ్యవశాయ పరపతి సహకార సంఘం లాభాలబాటలో సాగుతుందని సొసైటీ ఛైర్పసన్ పోతిన ప్రసాద్ ప్రకటించారు. శనవారం ఆయన అధ్యక్షతన సొసైటీ ఆవరణలో 66వ మహా జన సభ నిర్వహించారు. ససమావేసంలో అధ్యక్షత వహించిన ప్రసాద్ తన నివేదికలో 2025 మార్చి 31 వ తేది నాటికి మొత్తం సభ్యులు 3083 మందిలో రూ "300 షేరుధనం గలవారు 543 మంది, అసోసియేట్ సభ్యులు 1124 మంది, ఇందులో ఎ క్లాస్ సభ్యులు 301 మంది, అసోసియేట్ సభ్యులు 712 మంది ఆన్ లైన్ లో నమోదు జరిగిందని మిగిలినసభ్యులలో మరణించినవారు, కెవైసి చేసుకోనివారు ఉన్నారని, వీరి షేరుధనం రూ"8 లక్షల 24 వేలు ఉన్నదని, ఈ సంవత్సరం అడిట్ రిపోర్టు ఇంకా రావలసి ఉన్నదని తెలిపారు. గడిచిన 23-24 ఆర్థిక సంవత్సరం సొసైటీ 38 లక్షల 60 వేలు రూ 'లాభాలు అర్జించిదని, 2025 మార్చి 31 నాటికి రూ " 4 కోట్ల 11 లక్షల 38 వేలు డిపాజిట్లు కలిగి 3 కోట్ల 28 లక్షల 24 వేలు రుణాలు మంజూరు చేసామని తెలిపారు. మెట్రో రైలు ప్రాజెక్టు కోసం సొసైటీ స్థలం కొంత తీసుకుంటామని అధికారలు నోటీసు ఇచ్చారని, నష్టం పరిహారం ఎంత వస్తుందో స్పష్టత రాగానే సభ్యులందరికి తెలియ జేస్తామని ఆయన తెలిపారు. సంవత్సరం క్రిందట సంగం ఆధ్వర్యంలో ప్రారంభించిన ప్రధాన మంత్రి భారతీయ జన ఔషద మందుల షాపు నిర్వహణ వలన ఇప్పటికే 4 లక్షల 87 వేలు నష్టం వచ్చినందువలన తక్షణమే ఆ షాపు నిర్వహణ అపేయ్యాలని మహాజన సభ ఏకగ్రీవతీర్మానం ఆమోదించినది. ముందుగా గత మహాసభ తరువాత మరణించిన సభ్యుల కి సంతాపం తెలిపిన ఈ సభలో సొసైటీ తంతడైరెక్టర్లు పోతిన మీనాక్షి, బైపిళ్ల పైడిరాజు, సొసైటీ సిఇఓఎం అప్పలరాజు, డిసిసిబి మదురవాడ శాఖ మేనేజర్ జి వెంకట అప్పారావు, ఎడ్యుకేషన్ అధికారి రమేష్ బాబు తదితరులు, సొసైటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ సభలో మాజీ ఉపాధ్యక్షులు మరుపిళ్ల పైడిరాజు, మొల్లి లక్ష్మణరావు, మాజీ డైరెక్టర్లు నాగోతి సూర్యప్రకాష్, సియ్యాద్రి పైడితల్లి, వాంద్రాసి కణకారావు, సొసైటీ సీనియర్ సభ్యులు వాంద్రాసి అప్పలరాజు, తదితరులు సొసైటీ అభివృద్ధికి పలు సూచనలు చేసారు.

బ్లూమ్ బర్గ్ మేయర్స్ ఛాలెంజ్ ద్వారా కమ్యూనిటీల అభివృద్ధి

జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : బ్లూమ్ బర్గ్ మేయర్స్ ఛాలెంజ్ ద్వారా కమ్యూనిటీల అభివృద్ధికి, వారి ఆర్థిక పరిపుష్టికి జీవీఎంసీ కృషి చేయడం జరుగుతుందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శనివారం ఆయన 3వ జోన్ 19వ వార్డు పరిధిలోని శివశక్తి నగర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ బ్లూమ్ బర్గ్ మేయర్స్ ఛాలెంజ్ ద్వారా నగరంలో కమ్యూటీల అభివృద్ధికి, వారి ఆర్థిక పరిపుష్టికి కృషి చేయడం జరుగుతుందన్నారు. శివశక్తి నగర్ లోని మత్స్యకారుల సంఘం ప్రతినిధులతో కమిషనర్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మత్స్యకారుల సంఘం ప్రతినిధులు ఈ ప్రాంతంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, వ్యర్థాలు తరలించేందుకు సరైన రోడ్ల మార్గం లేక వాహనాలు వచ్చేందుకు వీలు లేనందున, వ్యర్థాలు కాలువల ద్వారా బీచ్ లో కలుస్తున్నాయని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. శివశక్తి నగర్ లోనికి క్లాప్ వాహనాలు వచ్చేందుకు వీలుకానందున పుష్ కార్ట్ లు ద్వారా వ్యర్థాలు తరలించే చర్యలు చేపడుతున్నామని జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ ను కమిషనర్ తెలిపారు. బీచ్‌లోని వ్యర్థాలు గుట్టలుగా పేరుకు పోవడం గమనించిన కమిషనర్ ఈ ప్రాంతంలో వ్యర్థాలను తరలించేందుకు వాహనాలు రాలేనందున, వ్యర్థాలను నావ ల ద్వారా సముద్ర మార్గంలో కోస్టల్ బ్యాటరీ వరకు వ్యర్థాలు తీసుకువెళ్ళే వాహనాలకు తరలించే ప్రక్రియ చేపట్టాలని, అందుకు తగిన ఆర్థిక సహకారం జీవీఎంసీ అందిస్తుందని మత్స్యకారుల సంఘం ప్రతినిధి రామారావుకు ఇతర సభ్యులకు కమిషనర్ తెలపగా, సంఘం ప్రతినిధులు అందుకు సమ్మతించారని కమిషనర్ కు తెలిపారు. వ్యర్థాలను బోటుల ద్వారా తరలించేందుకు కావలసిన ప్రక్రియ చేపట్టాలని ప్రధాన ఇంజనీరు పివివి సత్యనారాయణ రాజుకు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎస్ వి నరేష్ కుమార్ కు, కమిషనర్ ఆదేశించారు. శివశక్తి నగర్ లో ఎంతమంది నివాసితులు ఉన్నారని ఆరా తీస్తూ ఈ ప్రాంతంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, అందుకు తగిన సర్వే నిర్వహించి శివశక్తి నగర్ లో యు జి డి కనెక్షన్లను కల్పించే ప్రక్రియ చేపట్టాలని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పివివి సత్యనారాయణ రాజును ఆదేశించారు. శివశక్తి నగర్‌లో పారిశుధ్య నిర్వహించేందుకు అదనపు పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేసి నిత్యం ఈ ప్రాంతం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎస్.వి నరేష్ కుమార్‌ను ఆదేశించారు. శివశక్తి నగర్ ప్రజలకు ఆర్థిక సహకారం అందించేందుకు వర్క్ షాప్ నిర్వహించాలని కోఆర్డినేటర్ ఇస్మాయిల్ ను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీర్ గంగాధర్, సహాయ వైద్యాధికారి బి.శివప్రసదరావు, ఎస్ ఆర్ యు ప్రతినిధి శ్రీనివాస్ రాజమని, ఏపీడి శ్రీరామ్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సింహాచలం కొండపై పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర - విశాఖపట్నం : శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయం సింహాచలం కొండపై ట్రూత్ వివేకామృతం సాధకులు రెండు రోజులు పాటు సనాతన ధర్మ ప్రచా రంలో భాగంగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో పరమ గురువు శ్రీ వివేకానంద విరచించి రచించిన గ్రంథాలు భగవద్గీత, మాండు క్యోపనిషత్, అద్వైతం, ధర్మం యుద్ధం, ఈ సావాస్యో పరిషత్ మొదలగు గ్రంథాలను ట్రూత్ వివేక మృతం సాధకులు అందుబాటులో ఉంచారు. ఈ ప్రదర్శనకు విశేష ఆదరణ లభించింది. వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు ఈ ప్రదర్శనలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

వెల్లంకిలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర - అనందపురం : వెల్లంకి గ్రామంలో వృక్ష ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సుబ్బి రామి రెడ్డి కల్యాణ మండపం వద్ద శనివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, విశాఖపట్నం వారి సహకారంతో జరిగిన ఈ శిబిరంలో కంటి రోగులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసిన గ్రామ సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, వృక్ష ఫౌండేషన్ అధ్యక్షులు కాకర సురేష్ కుమార్, శంకర్ ఫౌండేషన్ సత్యవతి ,ఉప్తమోలజిస్ట్ దేవి గారు నర్సింగ్ 110 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించగా 20మందికి కేటరాక్ట్ సర్జరీ కి ఎంపిక చేశారు. 3 కంటి పొరకి, 1 కంటి నరలకి, 4 కంటి నల్ల గుడ్డు, 1 చిన్న పిల్లలో ఇబ్బందులకి, రెఫర్ చెయ్యడం జరిగింది. రోగులకు ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో నిర్వాహకులు వృక్ష ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాకర సురేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నివసించే వారికి ముఖ్యంగా పేదలకు వైద్య సేవలు చేరువ చేయాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, సర్జరీకి ఎంపికైన వారందరికీ శంకర్ కంటి ఆసుపత్రి, విశాఖపట్నం బస్ ద్వారా తీసుకొని వెళ్లి ఆపరేషన్ చేశాక వారి బస్సు లోనే తిరిగి తీసుకొని వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో క్యాంప్ కోఆర్డినేటర్ వై.రాజు, స్థానిక ఆర్.ఎం.పి వైద్యులు పి కనకారావు, ఫౌండేషన్ సభ్యులు తాటిచెట్టి జగదీష్, పిల్లి సాయి రెడ్డి, గుబ్బల పూర్ణచంద్ర, చుక్క నాయుడు శంకర ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా దసరా సంబరాలు

విశాలాంధ్ర - పెందుర్తి : శ్రీ చైతన్య టెక్నో స్కూల్ పెందుర్తి బ్రాంచ్ నందు దసరా ఉత్సవాలను పురస్కరించుకొని సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్ర మంలో ప్రధానో పాధ్యాయులు పి.తారకేశ్వర రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, హిందువుల ముఖ్యమైన పండుగ కనుక సరన్న నవరాత్రి అని కూడా అంటారని తెలిపారు. ఈ పండగల్లో మొదటి మూడు రోజులు పార్వతి దేవికి, తర్వాత మూడు రోజులు లక్ష్మీదేవికి తర్వాత మూడు రోజులు సరస్వతి దేవి పూజలు చేస్తారని తెలిపారు. ముద్దులొలికే చిన్నారులు నవదుర్గలుగా అలంకరించుకొని సాక్షాత్తు అమ్మవార్లను తలపించారు. విద్యార్థిని విద్యార్థులు తమ ఆటపాటలతో నృత్యాలతో అలరించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ఉత్తరాంధ్ర పాఠశాల ఏ జీ ఎం ఎం వి సురేష్, పాఠశాల రీజినల్ ఇంచార్జ్ అహమ్మద్ అలీ అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారి దయ అందరిమీద ఉండాలని కోరుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ ఎం ఆర్ వి శేషగిరి, సి బ్యాచ్ ఇంచార్జ్ హాఫషా, ఐకాన్ ఇంచార్జ్ టి. లక్ష్మణ మూర్తి, ప్రైమరీ ఇన్చార్జ్ వి ధనలక్ష్మి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శోభ, ఉపాధ్యాయ ఉపాధ్యాయేత ర సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నోటీసు
మహారాజశ్రీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సమస్యల పరిష్కార కమిషన్ గారి కోర్టు, విజయవాడ
ఎఫ్.ఎ. నెం. 715 ఆఫ్ 2024

బిట్వీన్:
సిఈఓ, మెస్సర్స్ మేక్ మై ట్రిప్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్,
డిఎల్ఎఫ్ బిల్డింగ్ నెం. 5, టవర్ బి, డిఎల్ఎఫ్ సైబర్ సిటీ,
డిఎల్ఎఫ్ ఫేజ్ – 2, సెక్టార్ 25, గురుగ్రామ్, హర్యానా – 122002, ఇండియా.
...అప్పిలెంట్ / ఆపోజిట్ పార్టీ నెం.1

మరియు
1. శ్రీమతి జ్యోతి, భర్త శ్రీ ఆర్.ఎన్.అభినీకాంత్ పరిదా,
వయస్సు సుమారు 29 సంవత్సరాలు, హిందూ,
నివాసం: రైల్వే బంగళా నెం.872, గుర్గాలేన్, రైల్వే క్లబ్ సమీపంలో,
రైల్వే స్కూల్ రోడ్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.
... రెస్పాండెంట్ నెం.1/ కంప్లెనెంట్

2. ది హోటల్ పర్ల్, నెం.10, మహావీర్ ట్రేడ్ సెంటర్,
టయోటా షోరూమ్ ఎదురు, గంభీరియా, సారైకెలా-ఖర్సావాన్, జంషెడ్‌పూర్, జార్ఖండ్.
... రెస్పాండెంట్ నెం.2 / ఆపోజిట్ పార్టీ నెం.2

పైన పేర్కొన్న ఎఫ్.ఎ. నెం. 715 ఆఫ్ 2024 అప్పీలును, పిటిషనర్ అయిన మేక్ మై ట్రిప్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు, విశాఖపట్నం జిల్లా వినియోగదారుల సమస్యల పరిష్కార కమిషన్ గారి ద్వారా సి.సి. నెం. 176 ఆఫ్ 2022 లో 07.08.2024 న విడుదలైన ఉత్తర్వులపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమిషన్ వద్ద దాఖలు చేయగా, కేసు 06.10.2025 తేదీకి వాయిదా వేయబడింది. శ్రీ కోర్టు వారు పత్రి ప్రకటన (పేపర్ పబ్లికేషన్) ద్వారా నోటీసు ఇవ్వవలెనని అప్పిలెంట్‌కు ఆదేశించగా, ఈ ప్రకటన జారీ చేయబడింది. కావున, మీరు (రెస్పాండెంట్ నెం.1) 06.10.2025 ఉదయం 10:30 గంటలకు స్వయంగా గానీ లేక మీ న్యాయవాది ద్వారా గానీ కోర్టు ఎదుట హాజరుకావలెను. లేకపోతే, మీ పరోక్షమందు ఈ విషయం న్యాయబద్ధంగా నిర్ణయించబడుతుంది.
// కోర్టు ఉత్తర్వుల ప్రకారం // వాయిదా తేదీ: 06-10-2025
దీపికా కుమారి, అంశు సింగ్, రియా రోహన్ సింగ్ మెస్సర్స్ కింగ్ స్టబ్ & కసివా - అడ్వకేట్స్ & అటార్నీలు
ఆఫీసు: B-1, ఆర్.ఎస్.ఎం. టవర్, 5వ ఫ్లోర్, మెట్రో పిల్లర్ నెం.331, ఐ4, ఎన్‌హెచ్-19, మోహన్ కో ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, న్యూ ఢిల్లీ – 110044. సెల్: 8960614321

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ విజయవాడ
యఫ్.ఏ.నెం. 223 ఆఫ్ 2025
బిట్వీన్:
శివ శంకర్ మోటార్స్-టాటా మోటార్స్ డీలర్ అండ్ సర్వీస్ సెంటర్ మరియు మరొకరు
... అప్పిలెంట్స్/అపోజిట్ పార్టీస్ 2 & 3
అండ్
యం. సత్యశ్యామల కిరణ్మయి మరియు మరొకరు
...రెస్పాండెంట్లు
నోటీసు
టు
రెస్పాండెంటు నెం. 1:
యం. సత్య శ్యామల కిరణ్మయి,
W/o.యం.ఆర్.సి.పి. చౌదరి,
వయస్సు:38సం॥లు, ఫ్లాట్ నెం. 803,
ఆదిత్య ఫార్చ్యూన్ టవర్, మిధిలాపురి కాలనీ,
మధురవాడ, విశాఖపట్నం-530041.
(రాష్ట్ర కమీషన్ ఇచ్చిన IA/835/2025 ఉత్తర్వు ప్రకారం ఈ నోటీసు మీకు జారీచేయబడినది)
ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, పై తెలిపిన అప్పిలెంట్స్ అయిన M/s. శివశంకర్ మోటార్స్-టాటా మోటార్స్ డీలర్ అండ్ సర్వీస్ సెంటర్ మరియు మరొకరు, మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్స్యూమర్ డిస్ప్యూట్స్ రెడ్రసల్ కమీషన్, విజయవాడలో పైనెంబరు పిటీషన్‌లోని FA/223/2025 ఈ అప్పీలును దాఖలు చేసి యున్నారు. సదరు పిటీషన్‌లో మీ యొక్క హాజరు కొరకు తేది. 06-10-2025 వాయిదా అయియున్నది. కావున పైతెలిపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, అశోక్ నగర్, విజయవాడ నందు తేది. 06-10-2025 ఉ॥గం॥ 10.30ని॥లకు మీరు స్వయంగా గానీ లేదా మీ తరుపున న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీయొక్క అభ్యంతరములు, ఆక్షేపణలు తెలియపర్చవలెను. లేనియెడల పైపిటీషన్ మీ పరోక్షమందు తీర్మానించెదరని తెలియజేయడమైనది.
MANNE HARI BABU & K. KALPANA
Advocates
#27-6-84, Sri Krishna Estate, Governorpet
Vijayawada Cell: 94404 82681

విశాలాంధ్ర
విశాఖపట్నం
పేజీ : 2
ఆదివారం 21, సెప్టెంబర్, 2025

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జయ ప్రదం చేస్తూ , స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని,గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి అందరూ సహకరించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన 2వ జోన్ 9వ వార్డు పరిధిలో జోడుగుళ్ల పాలెం బీచ్ ప్రాంతంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంతో పాటు అంతర్జాతీయ సముద్ర తీర ప్రాంత పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మి చౌదరి, జీవీఎంసీ అదనపు కమీషనర్ డి.వి.రమణ మూర్తి లతో కలిసి స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి 3వ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, స్వర్ణాంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్లీన్నెస్ టార్గెట్ యూనిట్స్, బహిరంగ ప్రదేశాలను శుభ్రపరచడం, స్వచ్ఛత పై అవగాహన కల్పించడం, స్వచ్ఛమైన పర్యావరణహితమైన పండుగలు నిర్వహించడం, సఫాయిమిత్ర సురక్ష శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కాలుష్య కోరలో చిక్కుకున్న విశాఖ నగరాన్ని గ్రీన్ విశాఖగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కమిషనర్ పిలుపునిచ్చారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2, 2025 వరకు స్వచ్ఛ్ ఉత్సవ్ పేరున అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటి నుండి ప్రతి మనిషి బాధ్యతతో తమ చెత్తను వేరుచేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలన్నారు. ఆకర్షణీయమైన విశాఖను మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు మన సముద్ర తీర ప్రాంతాన్ని కాపాడుకోవాలని, అందుకు వ్యర్థాలు సముద్రంలో కలవకుండా చూడాలని, దీనిపై నివాసిత సంక్షేమ సంఘం ప్రతినిధులు ప్రజలను భాగస్వామ్యం చేసి నట్లయితే పరిశుభ్రతకు దోహదపడుతుందని తెలిపారు. ముందుగా జోడుగుల్ల పాలెంలో జీవీఎంసీ ఏర్పాటుచేసిన ప్లాస్టిక్ నియంత్రణ, సీజనల్ వ్యాధులు మొదలైన స్టాల్ ను సందర్శించి తిలకించారు. ఎకో ఫ్రెండ్లీ లో భాగంగా అపర్ణ అనే మహిళ చెత్తను వేరు చేయు విధానం, ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా ప్రత్యామ్నాయ వస్తువులు వినియోగ వినూత్న పద్ధతులపై అవగాహన కల్పించే స్టాల్ చూసి కమీషనర్ ఆమెను అభినందించారు.జీవీఎంసీ డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ మన దేహాన్ని ఏ విధంగా కాపాడుకుంటామో అలాగే మన పరిసరాలను, మన జిల్లాను కాపాడుకోవాలని, విశాఖను కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు యువత ముందుకు రావాలన్నారు. గ్రీన్ సిటీగా మన విశాఖను అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. వ్యర్థాలు వేరు చేయు పద్ధతిని ఈ కార్యక్రమంలో అవగాహనపరమైన స్టాల్‌ను ప్రదర్శించిన అపర్ణను అభినందించారు.

స్వచ్ఛంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు స్వర్ణాంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాల న్నారు. ఎంతో సుందరమైన విశాఖ నగరాన్ని చెత్త, కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ముందుకు రావాలన్నారు. అనంతరం అదనపు కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేసి విశాఖ నగరాన్ని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దడంతోపాటు స్వచ్ఛతలో పరిశుభ్ర నగరంగా నిలపాలన్నారు. తదుపరి ఈ కార్యక్రమంలో అందరూ కలిసి ఏక్ దిన్ ,ఏక్ సాత్, ఏక్ గంట పోస్టర్ ను ఆవిష్కరించి, కోరమండల్ ఫెర్టిలైజర్స్ ప్రతినిధులు ఏర్పాటు చేసిన క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం అందరూ స్వచ్ఛత సెల్ఫీ ఫోటో తో పాటు బీచ్ ప్రాంతంలో ఫౌండేషన్ మొక్కను నాటారు. ఇంటర్నేషనల్ కోస్టల్ క్లీనప్ డే సందర్భంగా బీచ్ లో వ్యర్థాలను వెలికి తీసి అందరికీ స్ఫూర్తిని కలిగించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎస్.వి నరేష్ కుమార్, జోనల్ కమిషనరు కె.కనక మహాలక్ష్మి,డిడిహెచ్ ఎమ్.దామోదరావు, సహాయ వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ , ఆంధ్ర ప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎన్విరాన్మెంట్ ఇంజనీరు డాక్టర్ ముకుంద, కోరమండల్ ఫెర్టిలైజర్స్ ప్రతినిధులు, విశాఖ కంటైన్మెంట్ టెర్మినల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

94వ వార్డులో అభివృద్ధి పనులు పరిశీలించిన కూటమి నాయకులు

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 94వ వార్డులో పలు అభివృద్ధి పనులను కూటమి నాయకులు శనివారం పరిశీలించారు. పెందుర్తి జనసేన సీనియర్ నాయకులు పెందుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉరిటి లక్ష్మి గోవింద్, పెందుర్తి తెలుగు యువత అధ్యక్షులు కోటిబోని శ్రీను యాదవ్, చీర రాజు, కోరాడ శ్రీను, బాదంపూడి కృష్ణ, ఉరిటి శ్రీను, నమ్మి అశోక్ తదితరులు పురుషోత్త పురం శ్మశానవాటికలో 48 .80 లక్షలు, అలాగే పురుషోత్తపురంలో కాలువలు 19.50 లక్షలుతో చేపట్టిన పనులను పరిశీ లించారు. శరవేగంగా సాగుతున్న పనులను పరిశీ లించి సంభందిత అధికారులు, కాంట్రాక్టర్ తో మాట్లాడి నాణ్యతతో నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధికి, సంక్షేమానికి అధిక ప్రాదాన్యతనిస్తూ ప్రజల అవసరాలను గుర్తించి పనులు చేస్తోందని తెలిపారు.

విశాఖ పోర్ట్ అథారిటీలో ప్రధాని 'సముద్ర్ సే సమృద్ధి' కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం : భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2025 సెప్టెంబర్ 20న గుజరాత్ రాష్ట్రంలోని భవనగర్‌లో జరిగిన "సముద్ర్ సే సమృద్ధి" కార్యక్రమంలో రూ.33,600 కోట్ల విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో గత దశాబ్దంలో సముద్ర రంగంలో రూపాంతరం పై ఒక ప్రత్యేక ప్రజెంటేషన్, ప్రధానమంత్రి గారి కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేయబడింది. కేంద్ర పోర్టులు , జల రవాణా మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు స్వచ్ఛత నాటికలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు విశాఖపట్నం పోర్ట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ బిల్డింగ్‌లో నిర్వహించారు. ప్రధాన మంత్రి కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని విశాఖపట్నం పోర్ట్ అథారిటీ అధికారులతో పాటు స్టేక్‌హోల్డర్లు కూడా వీక్షించారు. దేశ సముద్ర రంగ అభివృద్ధి, శ్రేయస్సు దిశగా జాతీయ దృష్టికోణానికి అనుగుణంగా కట్టుబాటును ప్రతిబింబించింది.

దుకాణాల తొలగింపుపై ఆరిలోవలో నిరసన

విశాలాంధ్ర - విశాఖ : వీధి దుకాణాల తొలగింపు పై ఆరిలోవ అంబేద్కర్ జంక్షన్ వద్ద వ్యాపారులు నిరసన తెలిపారు. దుకాణాల తొలగింపును తక్షణం ఆపాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఆరిలోవ ఏరియా కార్యదర్శి కే.లక్ష్మణరావు సహాయ కార్యదర్శి సిహెచ్ కాసుబాబు పార్టీ నాయకులు ఏ దేవుడమ్మ సందీప్ రవి పుష్పలత తదితరులు పాల్గొన్నారు. లక్ష్మణరావు మాట్లాడుతూ తొలగించిన ప్రాంతంలోనే వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

నష్టపోయిన వీధి వ్యాపారులకు పరిహారం చెల్లించాలి : సిఐటియు

విశాలాంధ్ర - తగరపువలస : తగరపువలస నేషనల్ హైవేకు దగ్గరలో ఉన్న ఈఎస్ఐ హాస్పిటల్ వద్ద రోడ్డుకి ఆనుకుని ఏర్పాటు చేసుకున్న వీధి వ్యాపారుల దుకాణాలపై జీవీఎంసీ అధికారులు పోలీసులు సహకారంతో తొలగింపు చర్యలు చేపట్టారు. బడ్డీ కొట్టులు ,తోపుడు బళ్ళు తొలగించడంపై రోడ్డు సైడ్‌లో బ్రతుకుతున్న అనేక కుటుంబాలు ఈరోజు రోడ్డును పడుతున్నాయని ప్రజలు, కార్మికులు ఆందోళన చెందుతున్నారని, వారందరికీ నష్ట పరిహారం చెల్లించి వేరే చోట కొట్టులు పెట్టుకునే అవకాశం కల్పించాలని ప్రజలకు అండగా సిఐటియు వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారందరికీ సిఐటియు భీమిలి జోన్ సెక్రెటరీ అప్పలనాయుడు మాట్లాడుతూ ఈఎస్ఐ హాస్పిటల్ దగ్గరలో ఉన్న బండి కొట్టులు తొలగించడం పై నిరసన తెలియజేస్తూ అధికారులని నిలదీశారు. ఇది చాలా దుర్మార్గం అని ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా 30 సంవత్సరాల నుండి ఈఎస్ఐ హాస్పిటల్ గోడకానుకొని సుమారు 60 కుటుంబాల నివాసం ఉంటున్నాయని మున్సిపాలిటీ పన్ను విద్యుత్తు కనెక్షన్లు ఉన్నప్పటికీ బలవంతంగా దుర్మార్గంగా బడ్డీ కోట్లు తొలగించడం అన్యాయమని వారందరికీ ఉపాధి కల్పించి వారిని ఆదుకోవాలని జీవీఎంసీ అధికారులని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నష్టపోయిన చిరు వ్యాపారస్తులు అందరూ సోమవారం జీవీఎంసీ కలెక్టర్ ఆఫీసుల వద్ద నిరసన ధర్నా ఉంటుందని అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు నేలత రాము మెకానికల్ షాపులు సంఘం నర్సింగరావు కనకరాజు నాయుడు తదితర నష్టపోయిన కార్మికులందరూ పాల్గొన్నారు.

అవిట్ వినాయక మిషన్స్ చెన్నై క్యాంపస్‌లో 22వ పట్టభద్రుల దినోత్సవం

విశాలాంధ్ర - విశాఖపట్నం : ఆరుపడై వీడు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో వినాయక మిషన్స్ రీసెర్చ్ ఫౌండేషన్ (డీమ్డ్ టు బీ యూనివర్సిటీ) ఆధ్వర్యంలో 22వ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జే జానెట్ స్వాగత ప్రసంగం చేశారు. మేనేజ్‌మెంట్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ ప్రొఫెసర్ పీఎస్ బాలగణపతి, విభాగ రిపోర్ట్‌ను ప్రవేశపెట్టారు. వినాయక మిషన్స్ రీసెర్చ్ ఫౌండేషన్ (డీమ్డ్ టు బీ యూనివర్సిటీ) వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అనురాధ గణేశన్ అధ్యక్షత వహించారు. వీఎంఆర్ఎఫ్ డీయూ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు జే సురేష్ సామ్యూల్ ప్రత్యేక ప్రసంగం చేశారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్ ప్రభు, ముఖ్య అతిథి ప్రొఫైల్‌ను పరిచయం చేశారు. సందర్భంగా హెచ్‌సీఎల్ టెక్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ శివశంకర్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితాంతం నేర్చుకునే తత్వం, మారుతున్న ప్రపంచానికి తగిన అనుకూలతను ఆచరించాలన్నారు. సాంకేతికత, ఆవిష్కరణలతో వాస్తవ సమస్యలను పరిష్కరించడం, సమగ్ర అభివృద్ధి సాధించడం ఎలా సాధ్యమో తెలిపారు. డాక్టర్ ఎస్పీ సంగీతా, వైస్-ప్రిన్సిపాల్ అవార్డులకు ఎంపికైన అభ్యర్థులను పరిచయం చేశారు. కళాశాల అకడమిక్ టాపర్ రౌషన్ కుమార్ (బీఈ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్)కు డాక్టర్ ఏ శన్ముగసుందరం గోల్డ్ మెడల్ ప్రదానం చేశారు. 35 ప్రావీణ్య అవార్డులు యూనివర్సిటీ ర్యాంక్ హోల్డర్లకు, ఇతర విద్యా ప్రతిభావంతులకు అందజేశారు. డిగ్రీలు అందుకున్న అనంతరం, పట్టభద్రులు తమ బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తించి, దేశ సేవలో తమ వంతు కృషి చేస్తామనే ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సుమారు 450 మంది విద్యార్థులు తమ తల్లిదండ్రుల సమక్షంలో డిగ్రీలు అందుకున్నారు.

పద్మనాభంలో స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర

విశాలాంధ్ర - పద్మనాభం : పద్మనాభం మండల కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంపీడీవో ఎం.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలందరూ కూడా వాళ్ళ యొక్క పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ యొక్క తక్షణ కర్తవ్యం క్రింద మొక్కలు నాటాలని కోరారు. అనంతరం మండల పరిషత్ స్థానిక తహశీల్దార్ ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాంగణంలో పరిసరాలను శుభ్రం చేసి, మొక్కలను నాటారు. అనంతరం ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మరింత బలంగా విద్యా వ్యవస్థ : భీమిలి శాసనసభ్యులు గంటా

విశాలాంధ్ర - ఆనందపురం : కూటమి ప్రభుత్వంలో మరింత బలంగా విద్య వ్యవస్థలో వలు సంస్కరణలు తీసుకు వచ్చిందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. దివీస్ లాబొరేటరీస్ సౌజన్యంతో ఆనందపురం హైస్కూల్ విద్యార్థులకు సైన్స్ కిట్లను శనివారం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన మెగా డీఎస్సీ హామీ అమలు చేస్తూ జరిపిన 16,347 మంది టీచర్ల నియామకం ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న అంకితభావాన్ని తెలియ జేస్తోందన్నారు. 2014 - 19 లో టీడీపీ హయాంలో తాను విద్యాశాఖ మంత్రిగా మూడు డీఎస్సీలను నిర్వహించామని, ఒక ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకపోవడం సిగ్గుచేటన్నారు. సెయింట్ సాఫ్ట్ వేర్ కంపెనీ సీఎస్ఆర్ నిధులతో చంద్రంపాలెం హైస్కూల్ సహా నియోజకవర్గంలో 28 హైస్కూల్స్ లో ఏఐ ల్యాబ్స్, రోబోటిక్స్ శిక్షణకు శ్రీకారం చుట్టడం ఆహ్వానించదగ్గ పరిణామమని పేర్కొన్నారు. ఆనందపురం హైస్కూల్ లో డైనింగ్ హాల్ నిర్మాణానికి హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరపున కల్పించే సౌకర్యాలు వినియోగించుకుని ఉన్నత స్థానానికి చేరుకోవడం ద్వారా చదువుకున్న విద్యా సంస్థలకు గౌరవం తీసుకురావాలన్నారు. ఎంచుకున్న రంగంలో అత్యున్నత స్థానం చేరుకునేలా ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, తర్వాత తరానికి మార్గదర్శకులుగా నిలవాలని పిలుపునిచ్చారు. చదువు పూర్తయ్యాక జిల్లా కలెక్టర్ గానో, ఫార్మా కంపెనీ అధినేతగానో, అంతర్జాతీయ క్రీడాకారుడిగానో, సి.ఇ.ఓ. గానో స్థిరపడి మళ్లీ ఇదే స్కూల్ కు అతిథిగా రావాలని సంకల్పం తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలో 44 హైస్కూల్స్ లో విద్యార్థులకు రూ.80 లక్షల విలువైన సైన్స్ కిట్ లను అందజేశారు. స్వచ్ఛ భారత్ లో భాగంగా పలువురు పారిశుద్ధ్య కార్మికులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో దివీస్ జీఎం వై.ఎస్. కోటేశ్వరరావు, డీజీఎం జగదీష్, మేనేజర్ సురేష్, ఎంపీపీ మజ్జి శారద ప్రియాంక, ఎంపీడీఓ జానకి, ఎమ్మార్వో శ్రీనుబాబు, హెడ్ మాస్టర్ కామేశ్వరరావు, కూటమి నేతలు చిక్కాల విజయ్ బాబు, తమ్మిన అప్పలరాజు, కోరుకొండ మూర్తి తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, కె. శ్రీకాంత్ రాజు, పిఎసిఎస్ చైర్మన్లు, గంగ్రెడ్డి సోమినాయుడు, రౌతు. నాగరాజు పాంద్రంగి అప్పలరాజు, బలిరెడ్డి మల్లికార్జునరావు, బమ్మిడి ఉమా, రౌతు వెంకట్రావు, భీమిలి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రామలక్ష్మి పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పర్యావరణమే ముఖ్య ఉద్దేశం

విశాలాంధ్ర - అనందపురం : ఆనందపురం మండల పరిషత్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం మూడవ శనివారంలో భాగంగా ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ డైరెక్టర్ ఎల్ రామారావు, డిఎల్‌డిఓ సిహెచ్ నిర్మల, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆనందపురం మండలం ఆనందపురం గ్రామ సచివాలయం మొక్కలు నాటారు. ప్రతి శనివారం నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటాడం ప్రతిజ్ఞ చేయడం. ప్రతి ఒక్కరితో మొక్కల నాటించడం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి.జానకి, ఎంపీపీ మజ్జి శారదా ప్రియాంక, డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ, కార్యదర్శి రఘు, మజ్జి వెంకట్రావు రౌతు వెంకట్రావు పాల్గొన్నారు.

మోదీ పట్ల అభిమానంతో మూల వెంకటరావు రక్తదానం

విశాలాంధ్ర - పెందుర్తి : ప్రదాని నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకులను బిజెపీ నాయకులు దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నారు. సేవాపక్షోత్సవాలు పేరిట స్వచ్ఛ భారత్ కార్యక్రమాలతో పాటు రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో విశాఖ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, జిల్లా పార్టీ అధ్యక్షుడు పరశురామరాజు నేత్రుత్వంలో శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపీ జిల్లా సేవా పక్వాడ్ మూల వెంకటరావు స్వయంగా రక్తదానం చేసి మోదీపట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మూలవెంకటరావు మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచపటంలో అగ్రగామిగా నిలిపిన మోదీ పదికాలాలు పాటు చల్లగా, సంపూర్ణఆరోగ్యంగా ఉండాలని భగవంతున్ని ప్రార్దించినట్లు తెలియచేసారు.

ఈపీడీసీఎల్ సీవీవో ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కింజరాపు వెంకట రామకృష్ణ ప్రసాద్ ఏపీఈపీడీసీఎల్ విశాఖపట్నం సర్కిల్ ఆఫీస్ పరిసరాలలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మొక్కను నాటి సిబ్బందితో కలిసి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం సర్కిల్ ఎస్ఈ జి.శ్యాంబాబు, విజిలెన్స్ ఏపీటిఎస్ సీఐ ఇ.వెంకునాయుడు, జోన్-1 డిఈ పోలాకి శ్రీనివాసరావు, డిఈ టెక్నికల్ ఎం.ధర్మరాజు, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం విజిలెన్స్ ఏపీటిఎస్ విశాఖపట్నం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్షన్ కార్యక్రమంలో భాగంగా సీవీవో రామకృష్ణ ప్రసాద్ పోలీస్ స్టేషన్‌ను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేసి, అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

అసెంట్ పాఠశాలలో 16వ జాతీయ క్రీడలు



విశాలాంధ్ర - అనందపురం : ఐటిబిఎఫ్ ఇండియన్ చౌక్ బాల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విశాఖ జిల్లా చౌక్బాల్ అసోసియేషన్ సంయుక్తంగా ఆనందపురం మండలంలోని అసెంట్ పాఠశాలలో 16వ జూనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్ క్రీడా పోటీలు ఈ నెల 26, 27, 28 తేదీల్లో నిర్వహించ బడతాయని అసెంట్ కళాశాల ప్రిన్సిపాల్ కొలగాని శంకర్రావు పేర్కొన్నారు. శనివారం పాఠశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రిన్సిపల్ శంకర్రావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 26 రాష్ట్రాల నుంచి విద్యార్థులు, విద్యార్థినులు క్రీడలకు హాజరవుతారని తెలిపారు. పాఠశాల క్రీడా మైదానాన్ని అన్ని విధాలుగా సిద్ధం చేసినట్లు ఆటగాళ్లు, రీఫరీలు, నిర్వాహకులు మొత్తంగా 700 మంది వరకు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు. ఆనందపురం మండలంలో మొదటిసారిగా జాతీయ క్రీడలు నిర్వహించడం, ఆతిథ్యం మా పాఠశాలలో ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ ఛాంపియన్‌షిప్ ప్రారంభ వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, కోరాడ రాజబాబు, భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి డైరెక్టర్ డాక్టర్ సందీప్ పంచకర్ల, స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. అదే విధంగా 21వ తేదీ నుంచే వివిధ రాష్ట్రాల నుంచి రానున్న క్రీడాకారులకు శిక్షణా తరగతులు ప్రారంభమవు తాయని, వారికి వసతి సౌకర్యాలను కూడా అసెంట్ పాఠశాలే కల్పించబోతోందని ప్రిన్సిపాల్ కొలగాని శంకర్రావు, విశాఖ జిల్లా చౌక్ బల్ ఫెడరేషన్ అసోసియేషన్ సెక్రెటరీ గాదిపిల్లి సురేష్, పాఠశాల డైరెక్టర్ పాలవలస బంగారునాయుడు వెల్లడించారు.

రహదారి పునర్నిర్మాణ పనులకై శంకుస్థాపన

విశాలాంధ్ర - భీమిలి : భీమిలి నియోజక వర్గ శాసన సభ్యులు గంటా శ్రీనివాస రావు నేడు గుడివాడ అన్నవరం రహదారి మరమత్తులు మరియు పునః నిర్మాణ పనులు చేపట్టుటకై రహదారులు మరియు భవనములు శాఖ వారి ఆధ్వర్యంలో శిలాఫలకం ఆవిష్కరించారు. అవంతి కళాశాల నుండి గుడివాడ మరియు చిప్పాద మీదుగా అన్నవరం చేరుకునే సుమారు 8 కిలోమీటర్ల రహదారి గుంతలమయం కావడం వల్ల అటుగా ప్రయాణించే గ్రామాల ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని కావునగుంతలనుపూడ్చిఅవసరమైనమరమ్మత్తులను చేపట్టాలని సూచించారు. ఈ మేరకు రహదారుల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ జాన్ సుధాకర్ ఆధ్వర్యంలో ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ సాంబశివరావు అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీమతి అన్నపూర్ణ అందుకు అవసరమైన ప్రణాళికను కల్వర్టుల విస్తరణ, కావలిసిన మురుగు కాల్వల నిర్మాణం, గుంతల పూడిక, రహదారి మొత్తం పునః నిర్మాణ పనులకు సుమారు రూ.6 కోట్ల 18 లక్షల రూపాయాలు అంచనాతో రూపొందించారు. ఆ మొత్తం గతంలో దివీస్ సంస్థ అందించిన ఆర్థిక సహకారం నుండి ఖర్చు పెడుతూన్నట్టు సూపరింటెండెంట్ ఇంజనీర్ జాన్ సుధాకర్ తెలియచేసారు. గ్రామ పంచాయతీ మరియు నియోజక వర్గ పెద్దలు నాయకులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై రహదారి మరమ్మతులకు పూర్తి ఆర్థిక సహాయం అందిస్తున్న దివీస్ సంస్థ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో దివీస్ సంస్థ జనరల్ మేనేజర్ వై ఎస్ కోటేశ్వరరావు, డీజీఎం జగదీశ్ దివీస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అపోలో క్యాన్సర్ సెంటర్‌లో బోన్ మేర్రో దాతల దినోత్సవం

విశాలాంధ్ర - విశాఖపట్నం : అపోలో క్యాన్సర్ సెంటర్ (విశాఖపట్నం) ఆధ్వర్యంలో ధాత్రి బ్లడ్ స్టెమ్ సెల్ రిజిస్ట్రీ సహకారంతో ఎముక మజ్జ దాతల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమం క్యాన్సర్, ఇతర క్లిష్టమైన వ్యాధులతో పోరాడుతున్న రోగులకు ఆశను కలిగించేందుకు, స్టెమ్ సెల్ దానం యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడానికి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవంతమైన ట్రాన్స్ ప్లాంట్ గ్రహీత మరియు దాత మధ్య సంభాషణ. వారు తమ అనుభవాలను, ధైర్యాన్ని, కరుణను మరియు కోలుకున్న తీరును పంచుకున్నారు. ఒక్క స్వార్థం లేని నిర్ణయం ఒక ప్రాణాన్ని ఎలా కాపాడుతుందో వారి ప్రయాణం తెలియజేసింది. ఈ సందర్భంగా దాత, గ్రహీత ఇద్దరినీ వారి స్ఫూర్తిదాయకమైన సహకారానికి అభినందించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ వైద్య నిపుణులు మాట్లాడుతూ, 18 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు స్వచ్ఛంద స్టెమ్ సెల్ దాతలుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఒక బుగ్గ స్వాబ్ పరీక్ష ఒక రోజు ఒక వ్యక్తిని "ఆశా కిరణం"గా మార్చగలదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డా.రాకేష్ రెడ్డి బోయా (సీనియర్ కన్సల్టెంట్ - మెడికల్ హెమాటో ఆంకాలజీ), డా. ప్రదీప్.వి(కన్సల్టెంట్ - మెడికల్ హెమాటో ఆంకాలజీ), డా. పి.రవీంద్ర కుమార్ (కన్సల్టెంట్ - మెడికల్ ఆంకాలజీ), డా. జి. వేణి ప్రసన్న (కన్సల్టెంట్ పాథాలజిస్ట్,), మరియు సర్వీస్ లైన్ మేనేజర్ డా. సంతోషి మాధురి ,డా. కృష్ణ ప్రసాద్ (చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్) పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలపై ప్రత్యేక ధర, అమ్మకాలతో బిగ్ బిలియన్ డేస్ సౌకర్యం

విశాలాంధ్ర - విశాఖపట్నం : భారతదేశపు స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, తమ వార్షిక షాపింగ్ ఫెస్టివల్, ది బిగ్ బిలియన్ డేస్ కోసం సిద్ధమవుతున్న వేళ, పెట్రోల్ మరియు ఎలక్ట్రిక్ వాహనాలలో విస్తృత ఎంపిక అవకాశాలను అందించటం ద్వారా భారతదేశం ద్విచక్ర వాహనాల కోసం షాపింగ్ చేసే విధానాన్ని మార్చడానికి సిద్ధంగా ఉందని ఫ్లిప్‌కార్ట్ ఎలక్ట్రానిక్స్ విభాగ ప్రతినిధి సుజిత్ అగాషే తెలిపారు. పండుగ సీజన్ ప్రారంభం కావడంతో, వైవిధ్యం, స్థోమత, నమ్మకం, 24 గంటలూ కస్టమర్ మద్దతు కలయికను అందించడం ద్వారా ద్విచక్ర వాహనాలకు ఇష్టమైన గమ్యస్థానంగా తన స్థానాన్ని ఫ్లిప్‌కార్ట్ బలోపేతం చేస్తోందన్నారు. ఈ ప్లాట్‌ఫామ్‌లో కమ్యూటర్లు, పనితీరు, ప్రీమియం బైక్‌ల నుండి అత్యధికంగా అమ్ముడవుతున్న స్కూటర్లు , ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల విస్తృత పోర్ట్‌ఫోలియో వుంది. వీటిలో హీరో, టీవీఎస్, బజాజ్, సుజుకి, టీవీఎస్ ఐక్యూబ్, చేతక్, ఏథర్, వీడా, ఓల ఆంపియర్ వంటి అనేక ప్రముఖ బ్రాండ్‌లు ఉన్నాయన్నారు. బిగ్ బిలియన్ డేస్ 2025లో జావా యెజ్డి, కెటిఎమ్ %ఐ% ట్రయంఫ్‌లతో పాటు విభిన్న ప్రీమియం మోటర్‌సైకిల్ ఎంపిక అవకాశాలను అందించడంతో పాటుగా రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటర్‌సైకిల్స్ విడుదలలు కూడా జరుగనున్నాయని చెప్పారు. సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్న జీఎస్టీ రేటు సవరణ లో భాగంగా 350 సీ సీ కంటే తక్కువ ఉన్న ద్విచక్ర వాహనాలపై పన్నును 28 శాతం నుండి 18 శాతం కి తగ్గించడంతో, కస్టమర్‌లు ఇప్పుడు తమ కొనుగోళ్లపై విలువను పెంచుకునే అవకాశం ఉందన్నారు. సరైన సమయంలో చేసిన ఈ విధాన మార్పు ఫ్లిప్‌కార్ట్ యొక్క పండుగ డీల్స్ , ఫైనాన్సింగ్ ఎంపికలతో సమలేఖనం చేయబడిందని తెలిపారు. ఎక్కువ మంది కస్టమర్‌లు కొనుగోళ్ల కోసం ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల వైపు మొగ్గు చూపుతున్నందున, ఫ్లిప్‌కార్ట్ ఈ మార్పును డిజిటల్‌గా ప్రారంభించబడిన, పారదర్శకతతో యాక్సెసిబిలిటీ, సౌలభ్యానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సమగ్రమైన ఆన్ రోడ్ ధర నిర్ణయం, డిజిటల్ బీమా మరియు ఫైనాన్సింగ్ ఎంపికలతో, ఫ్లిప్‌కార్ట్ కస్టమర్లు తగిన సమాచారంతో కూడిన కొనుగోలు నిర్ణయం తీసుకునేలా అధికారం కల్పిస్తోందని చెప్పారు.

ఇన్‌స్టామార్ట్ యొక్క క్విక్ ఇండియా మూవ్‌మెంట్ సేల్

విశాలాంధ్ర - విశాఖపట్నం : భారతదేశపు వేగవంతమైన సేల్, ఇన్‌స్టామార్ట్ యొక్క క్విక్ ఇండియా మూవ్‌మెంట్ 2025ఇప్పుడు స్విగ్గీ మరియు ఇన్‌స్టామార్ట్ యాప్‌లలో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతోంది. ఇది వినియోగదారులకు 10 రోజుల పాటు 50 నుంచి 90 శాతం వరకు అద్భుతమైన ఆదాలను, మెరుపు వేగంతో డెలివరీని, మరియు పండుగ ఉత్సాహాన్ని అందిస్తోంది. వినియోగదారులు వివిధ కేటగిరీలలో భారీ డిస్కౌంట్లు, హాటెస్ట్ లాంచ్‌లు, మరియు అగ్రశ్రేణి బ్రాండ్‌ల నుండి పండుగ డీల్స్‌ను అందిస్తోంది. అన్నీ 10 నిమిషాల్లో డెలివరీ చేయబడతాయి. 50,000కు పైగా ఉత్పత్తులను ఆఫర్ చేస్తూ, ఇన్‌స్టామార్ట్ ఈ సీజన్‌లోని అతిపెద్ద ఆఫర్‌లకు క్విక్ కామర్స్ యొక్క వేగం మరియు సౌలభ్యాన్ని తీసుకురావడం ద్వారా పండుగ షాపింగ్‌ను పునర్నిర్వచిస్తోంది. పెద్ద గాడ్జెట్‌ల నుండి పండుగకు సిద్ధంగా ఉండే నిత్యావసరాల వరకు, క్విక్ ఇండియా మూవ్‌మెంట్ సేల్‌లో ఆపిల్, వన్‌ప్లస్, జెబిఎల్, మార్షల్, లోరియల్ ప్యారిస్, డి'డెకార్, బార్బీ, లెగో, డోవ్ వంటి బ్రాండ్‌లు ఉంటాయి. ఈ ఉత్సాహానికి మరింత జోడిస్తూ, ఇన్‌స్టామార్ట్ వినియోగదారులకు సేల్‌లో జాబితా చేయబడే తమకు ఇష్టమైన డీల్స్‌కు ఓటు వేసే శక్తిని ఇచ్చింది, దీని ఫలితంగా కేవలం ఒక వారంలోనే దాదాపు అర మిలియన్ గేమ్‌ప్లేలు జరిగాయి. అత్యధికంగా ఓటు వేయబడిన డీల్స్ రోజూ సాయంత్రం 5:00 నుండి 7:00 గంటల వరకు గోల్డెన్ అవర్‌లో అందుబాటులో ఉంటాయి, ఇది వినియోగదారులు చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఉత్పత్తులను అజేయమైన విలువలకు దక్కించుకునే అవకాశాన్ని ఇస్తుందని ఇన్‌స్టామార్ట్ హెడ్ అమితేష్ అన్నారు, "ఇన్‌స్టామార్ట్ క్విక్ ఇండియా మూవ్‌మెంట్ దేశంలోనే అతిపెద్ద పండుగ సీజన్ సేల్, ఇది వేలాది ఉత్పత్తులను అజేయమైన విలువ మరియు వేగంతో అందిస్తుందన్నారు.

ఎల్గీ మ్యాచ్ సిస్టంను పరిచయం చేస్తోంది

విశాలాంధ్ర - విశాఖపట్నం : ఎల్గీ ఎక్విప్‌మెంట్స్ ప్రపంచంలోని అగ్రగామి ఎయిర్ కంప్రెసర్ తయారీదారులలో ఒకటి ఎల్గీ ఎక్విప్‌మెంట్స్ ఈ రోజు డిమాండ్ మ్యాచ్ సిస్టమ్‌ను పరిచయం చేసింది. ఇది ఒక బ్రేక్‌త్రూ ఇన్నోవేషన్ ఇది ఫిక్స్ స్పీడ్ కం ప్రెసర్స్ ఫ్లెక్టేటింగ్ డిమాండ్ కింద ఎలా పని చేస్తాయో మార్చేస్తుంది. ఈ ఇంటెలిజెంట్ టెక్నాలజీ కం ప్రెసర్ లోని ఎయిర్‌ఫ్లో ని స్మార్ట్‌గా రీసర్క్యులేషన్ చేయడం ద్వారా కం ప్రెసర్ డెలివరీని రియల్-టైమ్ ప్లాంట్ రిక్వైర్మెంట్స్ కి తగ్గించిస్తుంది, డెలివరీ ఎల్లప్పుడూ డిమాండ్ కి సమానం అయ్యేలా చేస్తుంది. వీ ఎఫ్ డీ లాంటీ ఎనర్జీ సేవింగ్‌లు మరియు ఫిక్స్-స్పీడ్ మెషీన్ల సింప్లిసిటీ రాబస్ట్నెస్. "ప్రతీ ఫ్యాక్టరీలో కంప్రెస్ చేసిన ఎయిర్ నాలుగవ యూటిలిటీ, కానీ డిమాండ్ ఎప్పుడూ స్థిరంగా ఉండదు. చాలా ఫ్యాక్టరీస్ ఫిక్స్-స్పీడ్ కం ప్రెసర్స్ పై ఆధారపడి ఉంటాయి, డిమాండ్ తగ్గినప్పుడు కూడా స్థిరమైన అవుట్పుట్ ఇస్తూనే ఉంటాయి. ఎల్గీ డిమాండ్ మ్యాచ్ సిస్టమ్ ఈ మెషీన్లకు డైనమిక్ ఇంటెలిజెన్స్ ను తీసుకు వస్తుంది, రియల్-టైమ్ డిమాండ్ ప్రకారం డెలివరీని ఆటోమేటిక్‌గా అడ్జస్ట్ చేస్తుంది, కస్టమర్లు ఎనర్జీ సేవ్ చేయడానికి, వేర్ తగ్గించడానికి, మరియు ఎక్కువ అప్టైమ్ కోసం సహాయపడుతుంది, భారీ కాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ లేకుండా" ఉంటుందని ఎల్గీ మేనేజింగ్ డైరెక్టర్ డా. జైరామ్ వరదరాజ్ చెప్పారు

చిరు వ్యాపారులు కడుపు కొడుతున్న కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖ నగరంలో జీవీఎంసీ అధికారులు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా రోడ్డు పక్కన ఉన్న బడ్డీలును, తోపుడు బండ్లు తొలిగించడాన్ని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు శ్రీ కె.కె రాజు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు సీతమ్మదార స్కూల్ వద్ద తొలగిస్తున్న బడ్డీలను స్థానికులతో కలిసి అడ్డుకున్నారు.కూటమి ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.లేదంటే బాధితుల పక్షాన నిలబడి ప్రభుత్వంపై ఎటువంటి పోరాటానికైన సిద్ధమని అన్నారు.వైయస్సార్సీపి ప్రభుత్వ హయాంలో ఎన్నడు ఇటువంటి చర్యలకు పాల్పడలేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కె.అనిల్ కుమార్ రాజు గారు,తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు, గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి గారు,యూత్ వింగ్ జోనల్ ప్రెసిడెంట్ అంబటి శైలేష్,సీనియర్ నాయకులు తాడి జగన్నాథరెడ్డి, నాగేశ్వరవు, జీలకర్ర నాగేంద్ర, మువ్వల సంతోష్, వి.హరి, కె.సత్యనారాయణ, అప్పలరాజు, నవీన్, సంఘం నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

మనువాద కార్పొరేట్ ఫాసిజం మూలాలుపై సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - విశాఖ : ఈ నెల 28న అల్లూరి విజ్ఞాన కేంద్రంలో 'మనువాద కార్పొరేట్ ఫాసిజం మూలాలు - ప్రజా ఉద్యమ కర్తవ్యాలపై సదస్సు నిర్వహిస్తున్నామని పౌర ప్రజా సంఘాల సమన్వయకర్త పి.చంద్రశేఖర్ తెలిపారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద శనివారం ఈ సదస్సు పోస్టర్ ను విడుదల చేశారు. మహాత్మ జ్యోతిబాపూలే 152 వ సత్యసాధక సమాజ వ్యవస్థాపక దినోత్సవం, విప్లవ వీరుడు సర్దార్ భగత్ సింగ్ 118 వ జయంతి సందర్భంగా ఈ సదస్సు ఏర్పాటు చేశామన్నారు. జ్యోతిబాపూలే సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా మూడు విశ్వాసాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరిచారని తెలిపారు. మోడీ ప్రభుత్వం ప్రజల్లో మత విద్వేషాలు రెచ్చగొడుతోందన్నారు. నూతన విద్యా విధానం పేరుతో చరిత్రను వక్రీకరిస్తున్నారని తెలిపారు. ప్రజలను చైతన్య పరచడం కోసం ఈ సదస్సును ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్య క్రమంలో ఏపీ మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నెయ్యల నాగ భూషణం రావు, చైతన్య మహిళా సంఘం అధ్యక్షురాలు లలిత, అమరుల బంధుమిత్రుల కమిటీ ప్రతినిధి పద్మ, మానవ హక్కుల వేదిక ప్రతినిధి అనురాధ పాల్గొన్నారు.

నగర ప్రజల భద్రత, వాహనదారుల రక్షణే ధ్యేయంగా ఆపరేషన్ లంగ్స్-2.0 కార్యాచరణ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : మహా విశాఖ నగర పాలక సంస్థ పరిధిలో గల అన్ని ఫుట్పాతులను కేవలం పాదచారులు, వాహనాలు లేని వారు సురక్షితంగా నడిచేందుకేనని, వాహనాల రాకపోకలు సజావుగా సాగేందుకు విశాలమైన రోడ్లను, జంక్షనులను ట్రాఫిక్ కు ఇబ్బంది కలుగకుండా, ప్రజల భద్రత, రక్షణ దిశగా జీవీఎంసీ అధిక మొత్తంలో నిధులను వినియోగిస్తూ ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి చేయడం జరుగుతుందని కమిషనర్ పత్రికా ప్రకటన ద్వారా శనివారం తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఫుట్పాత్లను, రోడ్లను, ప్రధాన జంక్షన్ లను ఆక్రమించి అనధికార బడ్డీలపై, తోపుడు బళ్లపై పలు వ్యాపారాలు, ఆహారం విక్రయించే ఫుడ్ స్టాళ్లు అనధికారికంగా, అనుమతి లేకుండా పలువురు వ్యాపారస్తులు వ్యాపారాలు కొనసాగించడం ద్వారా ప్రజలు ఫుట్పాతులపై నడవలేక ఇబ్బందులు పడుతూ రోడ్లపై నడవడం వలన ట్రాఫిక్ లో చిక్కుకుంటూ యాక్సిడెంట్ లకు గురవుతున్నారని, అలాగే రోడ్లను, పలు జంక్షన్ లను ఆక్రమించి అనధికారికంగా పలు వ్యాపారాలు నిర్వహించడం వలన వాహనదారులు ట్రాఫిక్ లో చిక్కుకుంటూ నిర్ణీత సమయంలో గమ్యాన్ని చేరుకోలేక ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. అస్వచ్ఛమైన, ఆరోగ్యానికి హానికరమైన ఆహారం విక్రయించే ఫుడ్ స్టాళ్ల నందు ప్రజలు ఆహార పదార్థాలను తింటూ క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులకు గురవుతూ అనారోగ్యం పాలవుతున్నారని కమిషనర్ అన్నారు. ప్రజల భద్రత ,రక్షణ, ఆరోగ్య పరిరక్షణ కు, ఫుట్పాత్ల స్వేచ్ఛకు, విశాలమైన రోడ్ల ఉపశమనానికి , పాదచారులు, వాహనాలు లేని వారి సురక్షిత నడకకు, వాహనదారుల రాక పోకలకు రక్షణ కల్పించే ధ్యేయంగా నగరంలో అందంగా, ఆదర్శంగా తీర్చిదిద్దిన ఫుట్పాతులను రక్షించేందుకు , ట్రాఫిక్ నుండి విముక్తిని కలిగిస్తూ రోడ్లను, జంక్షన్ లను ఆక్రమణలకు గురికాకుండా కాపాడేందుకు, అలాగే ప్రజలలో పౌరస్పృహ పెంపొందించి ,నగర సౌందర్యాన్ని ప్రశాంత వాతావరణాన్ని కాపాడుకునేందుకు గానూ జీవీఎంసీ ఆపరేషన్ లంగ్స్ 2.0 పేరుతో ప్రత్యేక కార్యాచరణ చేపట్టి నగరంలో ఆక్రమణలను తొలగించే కార్యక్రమాలను కొనసాగిస్తుందని కమిషనర్ తెలిపారు. ఆపరేషన్ లంగ్స్ 2.0 కార్యక్రమం ప్రజల సహకారంతో విస్తృతంగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమం అందరికీ లాభదాయకంగా ఉండి విశాఖ నగర అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం అత్యంత ముఖ్యమైనదిగా నిలుస్తుందని , ఆపరేషన్ లంగ్స్ 2.0 ద్వారా నగరం పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా మరింత సుందరంగా మార్పు చెందుతుందని కమిషనర్ తెలిపారు. ఆపరేషన్ లంగ్స్ ద్వారా ఆక్రమణలు తొలగింపు కార్యక్రమంలో ఖాళీ చేయబడిన వ్యాపారులను స్ట్రీట్ వెండింగ్ నిబంధనలకు అనుగుణంగా గుర్తించిన వెండింగ్ జోన్లకు కేటాయించడం జరుగుతుందని, ఎటువంటి అపోహలను నమ్మవద్దని , అనధికారికంగా ఫుట్పాతులు ,రోడ్లు , జంక్షన్లు ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారస్తులు స్వచ్ఛందంగా తమ వ్యాపారాలను తొలగించుకొని జీవీఎంసీకి సహకరించాలని కమిషనర్ తెలిపారు.

చిరు వ్యాపారుల దుకాణాల తొలగింపు ఆపాలి
సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ రెహమాన్

విశాలాంధ - విశాఖ : చిరు వ్యాపారుల దుకాణాల తొలగింపును ఆపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ రెహమన్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నగరంలోని పలు ప్రాంతాల్లో రహదారులను ఆనుకొని ఎంతోమంది వ్యాపారాలు చేసుకుంటున్నారని అన్నారు. జీవీఎంసీ అధికారులు వారి పొట్ట కొట్టడం తగదన్నారు. పోలీసు బందోబస్తుతో దుకాణాలను తొలగిస్తున్నారని అన్నారు. ముందుగా సమాచారం ఇవ్వకుండా తొలగించటం దారుణం అన్నారు. చాలామందికి గుర్తింపు కార్డులు, ట్రేడ లైసెన్స్ ఇచ్చారని చెప్పారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటించాలన్నారు. హాకర్ జోన్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఇష్టం వచ్చినట్టు దుకాణాలు తొలగించడాన్ని ఖండించారు. తక్షణమే వారు తిరిగి వ్యాపారం చేసుకుని అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే చిరు వ్యాపారులను సమీకరించి ఆందోళన చేపడుతామన్నారు.

ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానం విశాఖ : రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని, ఇది ఎగుమతుల్లో దాదాపు 45% వాటాను కలిగి, 11 కోట్ల మందికి పైగా ఉద్యోగాలను కల్పిస్తూ జిడిపిలో సుమారు 30% వాటాను కలిగి ఉందని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఫిక్కీ సెంటర్ ఫర్ సస్టైనబిలిటీ లీడర్‌షిప్ మరియు విశాఖపట్నం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సంయుక్తంగా పర్యావరణ, సామాజిక పాలన (%జురా+%) సూత్రాలు మరియు ఎంఎస్ఎంఈ ల సుస్థిర వృద్ధి అనే అంశంపై విశాఖపట్నంలోని ప్రముఖ హోటల్ సమావేశ మందిరంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ, సామాజిక పాలన సూత్రాలు ఎంఎస్ఎంఈ కార్యకలాపాల్లో చేర్చడం యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ మార్పు పోటీతత్వాన్ని పెంచడానికి, స్థిరత్వాన్ని సాధించడానికి, మరియు ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించడానికి చాలా ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ హేతుబద్ధీకరణతో సహా జాతీయ స్థాయిలో ఇటీవల చేపట్టిన సంస్కరణలను ఆయన ప్రశంసించారు, ఇవి ఎంఎస్ఎంఈ లకు మరియు మధ్యతరగతి వారికి ఉపశమనం కలిగించడంతో పాటు, పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహిస్తాయని ఆయన తెలిపారు. వ్యాపార సౌలభ్యం కోసం వ్యవస్థలను పునర్నిర్మించడం, గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టితో 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి కల్పన మరియు కార్యకలాపాల వ్యయాన్ని తగ్గించడం వంటివి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టిలో ఉన్నాయని మంత్రి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విసిసిఐ అధ్యక్షులు సుదర్శన స్వామి, కేంద్ర ప్రభుత్వ ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరక్టర్ కె శివరాం ప్రసాద్, సెంట్రల్ బ్యాంక్ డిజియం ఏవి రమణ మూర్తి, జె యస్ డబ్లు పారిశ్రామిక పార్క్ బిజినెస్ ఆఫీసర్ రాజారాం పాయ్ తదితరులు పాల్గొన్నారు.

సర్వైకల్ క్యాన్సర్ విముక్త భారత్ లక్ష్యం ప్రధాని మోడీ ధ్యేయం

విశాలాంధ్ర - పద్మనాభం : భారతీయ జనతా పార్టీ వైద్య విభాగము రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్,శ్రీగాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ భారతీయ జనతా పార్టీ పద్మనాభం మండలం ఆధ్వర్యంలో జరిగిన హెచ్‌పివి వ్యాక్సిన్ పై అవగాహన కార్యక్రమం కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం ఆవరణలో జరిగినది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ అల్లు నిహారిక నేషనల్ ఫ్యాకల్టీ హెచ్‌పివి వ్యాక్సినేషన్ శిక్షకురాలు మరియు ఎగ్జిక్యూటివ్ నెంబర్ వెజైనర్ సర్జరీస్ కమిటీ వీరు విద్యార్థులు,తల్లిదండ్రులకు హెచ్‌పివి వ్యాక్సిన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్ గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ఈ ముఖద్వారాన్ని సర్వేక్స్ అంటారని అన్నారు దేశంలో ప్రతి గంటకు 9 మంది ఈ వ్యాధితో మరణిస్తున్నారని డబ్ల్యూహెచ్వో లెక్క ప్రకారం దేశములో ప్రతి ఐదుగురిలో భారతావనిలో ఒకరికి ఈ వ్యాధి కలదని అన్నారు 20 సంవత్సరాలుగా అమెరికా, లండన్, ఫ్రాన్స్, రష్యా మొదలు అనేక దేశాలలో రీసెర్చ్ చేశారని.ఈ వ్యాక్సిన్ అమలులో ఉన్నదని 9 నుంచి 15 సంవత్సరాలు వయసుగల బాలికలకు ఆరు నెలల లోపల రెండుసార్లు వ్యాక్సిన్ వేయాలని దీనివలన వీరికి భవిష్యత్తులో సర్వైకల్ క్యాన్సర్ అనే వ్యాధి సంక్రమించదని అన్నారు. మనదేశంలో సంవత్సరము నకు1,23,907 మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారని అన్నారు.15 నుంచి 26 సంవత్సరములు గల వారికి మూడు డోసులు ఇవ్వాలని అన్నారు ఈ వ్యాక్సిన్ వేసుకున్నట్లువలన ఏ టువంటి అనారోగ్య సమస్యలు,తల ఎత్తవని తెలియజేశారు.ముఖ్యంగా మహిళలు దీనిపై అవగాహన పెంచుకొని ప్రతి వారు వ్యాక్సిన్ వేసుకోవాలని కోరారు.సెక్సువల్ యాక్టివిటీస్ ద్వారా ఈ వ్యాధి సంక్రమిస్తుందని అన్నారు. ఈ వ్యాధి బారిన పడకుండా చిన్న వయసులోనే హెచ్‌పివి వ్యాక్సిన్ వేసుకోవాలని కోరారు సర్వేకల్ క్యాన్సర్ విముక్తభారత్ లక్ష్యముగా ప్రధాని మోడీ మరియు వైద్యులు కృషి చేస్తున్నారని, రోటరీ క్లబ్, మహాత్మా గాంధీ క్యాన్సర్ రీసెర్చ్ హాస్పిటల్ ప్రజల సహకారము,స్వచ్ఛంద సంస్థల సహకారము,సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా పేద విద్యార్థులకు కార్పొరేట్ సంస్థలు సహకారము ఇస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్ మరియు పద్మనాభ మండల బిజెపి అధ్యక్షురాలు టీ నాగమణి, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం ప్రిన్సిపాల్, కే గ్రేస్ లిల్లీ, టీచర్స్ రమణమ్మ మనీ వర్ధనం , ప్రతినిధులు,మరియు భారతీయ జనతా పార్టీ పద్మనాభం మండల నాయకులు ఉపాధ్యక్షులు మచ్చ సోమేష్ పాలూరు కృష్ణారావు,ప్రధాన కార్యదర్శి సిరిపురపు వెంకట్రావు,మాజీ అధ్యక్షుడు రెడ్డిపల్లి శ్రీనివాసరావు,ఉపాధ్యక్షుడు హంస మహేష్,కార్యదర్శి మరగడ గౌరీ రెడ్డి,అధిక సంఖ్యలో విద్యార్థులు తల్లిదండ్రులు ఎస్ ఎం సి సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

ఐసీసీ ఉమెన్స్ క్రికెట్ ప్రపంచ కప్ 2025 కోసం అధికారిక పాట ఆవిష్కరణ

విశాలాంధ్ర - విశాఖపట్నం : మహిళల క్రికెట్ యొక్క పవర్, ఐక్యత మరియు ఆపలేని స్ఫూర్తిని జరుపుకుంటున్న ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) ఈ రోజు ఐసిసి ఉమెన్స్ క్రికెట్ ప్రపంచ కప్ 2025 కోసం 'బ్రింగ్ ఇట్ హెూమ్ హెూమ్' పేరుతో అధికారిక ఈవెంట్ పాటను ప్రారంభించింది. అనేక పోటీదారులు కలిసి ఆడే ఆటల పోటీ వేడుక లో ప్రశంసలు పొందిన భారతీయ గాయకులు శ్రేయా ఘోషల్ చేత ప్రదర్శించబడిన ఈ పాట, లయ, శ్రావ్యత మరియు భావోద్వేగాల యొక్క అధిక శక్తి మిశ్రమం అని నిర్వాహకులు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అభిమానులను ఏకం చేయడమే లక్ష్యంగా ఉందన్నారు. "తారికితారికితతారికిటాధోమ్" మరియు హృదయ స్పందన ప్రేరేపిత "ధాక్ధక్, మేము ఇంటికి తీసుకువస్తాము" వంటి ఆకర్షణీయమైన హుక్స్ తో, ఈ పాట ప్రపంచ వేదికపైకి అడుగుపెట్టిన ప్రతి మహిళా క్రికెటర్ యొక్క కలలను ఈ పాట కలుపుతుందన్నారు. ఇది స్పాటిఫై, ఆపిల్ మ్యూజిక్, అమెజాన్ మ్యూజిక్, జియోసావ్న్, యూట్యూబ్ మ్యూజిక్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ మరియు ఇతరులు వంటి డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో కూడా లభిస్తుందన్నారు. మహిళల క్రికెట్ యొక్క ఆత్మ, బలం మరియు ఐక్యతను జరుపుకునే అధికారిక ఈవెంట్ పాట ద్వారా ఐసిసి ఉమెన్స్ క్రికెట్ ప్రపంచ కప్ 2025 లో భాగం కావడం ఎంతో సంతోషమని శ్రేయా ఘోషల్ ఈ సందర్భంగా చెప్పారు. ఆట యొక్క ప్రేమ ద్వారా ప్రజలను ఒకచోట చేర్చే క్షణంలో భాగం కావడం తనకు గౌరవం అనిపిస్తుందన్నారు. ఈ ఉత్తేజకరమైన టోర్నమెంట్‌ను జరుపుకునేటప్పుడు ఇది అభిమానులకు స్ఫూర్తినిస్తుందని మరియు శాశ్వత జ్ఞాపకాలను సృష్టిస్తుందని నేను ఆశిస్తున్నాను. అన్నారు.

శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి ఆలయ శరన్నవరాత్రి ముహూర్తపు రాట

విశాలాంధ్ర - మధురవాడ : జీవీఎంసీ 5, 7వార్డుల పరిధి స్వతంత్ర నగర్ శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ముహూర్తపు రాట ఉత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. ఆలయ అధ్యక్షులు వాసుపిల్లి బండియ్య పర్య వేక్షణలో..ఆలయ కమిటీ మరియు కార్యదర్శి బాలుపాత్రో, శ్వేత దంపతులచే శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు పూలఖండం గౌరీప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలను వితరణ గావించారు..ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు వాసుపిల్లి బండియ్య మరియు కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతీ ఏటా శ్రీలక్ష్మీ దేవి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తూ వచ్చామని,అదేవిధంగా ఈఏడాది కూడా దసరా ఉత్సవాలు సెప్టెంబర్22 సోమవారం నుండి అక్టోబర్ 2 గురువారం వరకు..అక్టోబర్ 28 ఆదివారం మధ్యాహ్నం భారీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించడానికి అన్నీ ఏర్పాట్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు. కావున ఈ వేడుకల్లో భక్తులందరు పాల్గొని శ్రీ లక్ష్మీదేవి అమ్మవారికృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కోశాధికారి కొత్తాల శ్రీను, ఆర్గనైజింగ్ సెక్రటరీ దిబ్బశ్రీను, ఉప కోశాధికారి దాదిగౌరీశంకర్,కూన రమేష్, అనుపోజు నాగరాజు, బావిశెట్టి జగన్, కొత్తల అరుణ్ ప్రసాద్...కరకాని ఈశ్వరరావు, జోగేశ్వరపాత్రో, ఈరోతి అప్పారావు, పోలిమాటి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

దుకాణాల తొలగింపున నిలిపివేయాలి : ఏఐటీయూసీ డిమాండ్

విశాలాంధ్ర - విశాఖ : నగరంలో రోడ్డు పక్క చిల్లర వ్యాపారుల దుకాణాల తొలగింపును జీవీఎంసీ నిలిపివేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎం.మన్మధరావు, ఉపాధ్యక్షుడు కె. సత్యనారాయణ డిమాండ్ చేశారు. పొట్టకూటి కోసం ఏర్పాటు చేసుకొన్న దుకాణాలను, తోపుడు బండ్లను తొలగించడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. వారిలో చాలా మంది ముద్ర రుణాలు తీసుకున్నారని తెలిపారు. ట్రేడ్ లైసెన్సులు ఉన్నాయన్నారు. జోన్లవారీగా జోనల్ కమిటీలను జీవీఎంసీ ఏర్పాటు చేసిందని తెలిపారు. జీవీఎంసీ అధికారులు పోలీసులను పెట్టి బెదిరిస్తూ దుకాణాలను తొలగంచడాన్న తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. దుకాణాలు తొలగించడానికి కౌన్సిల్ లో ఏ విధంగా తీర్మానం చేస్తారని ప్రశ్నించారు. తొలగించిన చోటే వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్పొరేటర్లు అధ్యయన యాత్రలో.. శాసనసభ్యులు అసెంబ్లీ సమావేశాల్లో ఉన్నప్పుడు ఇలాంటి తొలగింపులు చేపట్టడం సరైనది కాదని అన్నారు. కార్పొరేట్ సంస్థలకు పేదలకు ఒకే న్యాయం ఉండాలన్నారు. పెద్ద షాపింగ్ మాల్స్ వల్ల ట్రాఫిక్ అంతరాయాలను తొలగించకుండా పేదలపై ప్రతాపం చూపించడం సమంజసం కాదన్నారు. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం చిల్లర వర్తకులకు హాకర్ జోన్స్ ఏర్పాటు చేయాలని, వాటి వద్ద తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయం కల్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించకుండా దుకాణాలను తొలగించడాన్ని ఖండించారు. ఈ చర్యలను ఆపకపోతే వ్యాపారులతో కలిసి ఆందోళన చేపడుతామని తెలిపారు. ఏఐటీయూసీ నాయకులు సిహెచ్ కాసుబాబు, లక్ష్మణరావు, సందీప్ పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఉచిత వైద్య శిబిరం
వైద్య పరీక్షలు చేయించుకున్న జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ఉద్యోగుల సౌకర్యార్థం లీ హెల్త్ డొమైన్, లీ ఫార్మా లిమిటెడ్ సహకారంతో విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో ఆంత్రోపోమెట్రిక్ కొలతలు, చేతి పట్టు బలం, శరీర కూర్పు, ఎముకల ఖనిజ సాంద్రత, డాక్టర్ కన్సల్టేషన్, పోషకాహార నిపుణుల కన్సల్టేషన్ ఏర్పాటు చేయగా మొత్తం 147 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు, పోషకాహార నిపుణులు నివేదికలను పరిశీలించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడానికి వైద్య సలహాలు, పోషకాహార మార్గదర్శకాలను అందించారు. శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సందర్శించి వివిధ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు, పోషకాహార నిపుణులు పరిశీలించి ఆయనకు తగిన సలహాలు అందజేశారు. లీ ఫార్మా డైరెక్టర్ అల్లా లీలా రాణి, క్యాంప్ కో-ఆర్డినేటర్లు సరోజిని, జయలక్ష్మి, డాక్టర్ రాధిక, పోషకాహార నిపుణురాలు మాధురి, జి.ఎన్.ఎం. భాగ్యలత, లీ ఫార్మా బృందం శిబిరంలో పాల్గొని సేవలందించారు.జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, ఏ.ఓ బి.వి.రాణి, ఏపీఆర్ఎస్ఏ ప్రతినిధులు రాజేంద్ర వర్మ, త్రినాధ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.